మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సరైన ధృవపత్రాలు సమర్పిస్తే రుణమాఫీ

- ఆధార్, బ్యాంకు ఖాతాలో పొరపాటును సరి చేసుకోండి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- హన్వాడలో రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



రుణమాఫీ దరఖాస్తులను పరిశీలిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 22 ప్రభాతవార్త:** ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా నంబర్‌లలో పొరపాట్ల వంటి కారణంగా రుణమాఫీ కాని రైతులు సరైన ధృవపత్రాలు సమర్పిస్తే రుణమాఫీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం ఆమె హన్వాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీపై స్వీకరిస్తున్న ఫిర్యాదుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులు సమర్పించేందుకు వచ్చిన పలువురు రైతులతో ఆమె ముఖాముచ మాట్లాడారు. ఎంత రునం తీసుకున్నారని? ఎంత మాఫీ అయిందని? రుణమాఫీ కాని వారితో మాట్లాడుతూ ఎందుకు కాలేదని? సమస్యలు ఏంటని? ఎలాంటి దరఖాస్తులు రైతు రుణమాఫీ ఫిర్యాదుల విభాగానికి వస్తున్నాయని పరిశీలించారు. రెండు లక్షల కన్నా ఎక్కువ రుణాలు ఉన్న రైతుల నుండి మాత్రమే ఎక్కువగా ఫిర్యాదులు రావడాన్ని గమనించిన ఆమె మాట్లాడుతూ రెండు లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ అవుతుందని, అయితే ఎవరికి ఎప్పుడు రుణమాఫీ అవుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఆధార్‌లో తేడాల వల్ల, బ్యాంక్ అకౌంట్‌లు సరిగా లేకపోవడం, లేదా అకౌంటు నంబర్ తప్పుగా రావడం వంటి కారణాల వల్ల రుణమాఫీ కాని రైతులు తక్షణమే వారి ఫిర్యాదులను సమర్పించి సరైన ధృవపత్రాలను వ్యవసాయ అధికారులు లేదా బ్యాంకర్లకు సమర్పించినట్లయితే రుణమాఫీ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుకు వెళ్లి అక్కడ రుణమాఫీ వివరాలను బ్యాంకు మేనేజర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఎస్‌బిఐ ద్వారా ఇప్పటివరకు 400 అకౌంట్లకు రుణమాఫీ చేయడం జరిగిందని, అందులో 50 శాతం అకౌంట్‌లకు రుణాలను సైతం రెన్యువల్ చేసినట్లు మేనేజర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. తక్కిన 50 శాతం అకౌంట్లకు సంబంధించిన రుణాల రెన్యువల్‌ను ఈ వారంలో పూర్తి చేస్తామని మేనేజర్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్, డిఆర్‌డిఓ నరసింహులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు.

### అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు

# యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్రమ లే అవుట్లు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 22 ప్రభాత వార్త:** ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్లు, ఫ్లాట్లను క్రమబద్ధీకరించేందుకు యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టి.జి బిపాస్ ద్వారా డి.టి.సి.పి లేఅవుట్ లతో పాటు జిల్లాలో 2014 నుండి అక్రమ లే అవుట్‌లు, ఫ్లాట్ల ఎల్‌ఆర్‌ఎస్ కొరకు వచ్చిన దరఖాస్తులు వాటిని క్రమబద్ధీకరించేందకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. అక్రమ లేఅవుట్‌లు,ఫ్లాట్ల ఎల్‌ఆర్‌ఎస్ కొరకు మొత్తం వచ్చిన దరఖాస్తులను చిన్న చిన్న క్లస్టర్ లుగా విభజించుకుని ఎల్‌టిపిసిలు, డెవలపంలు, బిల్డర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమలే అవుట్లు, ఫ్లాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో మ్యాపింగ్ చేసుకొని రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ సిబ్బందితో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. లే అవుట్ పక్క పట్టా భూమిలో చేశారా లేదా,రోడ్డు, విద్యుత్,ఈసి వంటివి పక్కగా ఉన్నాయా లేవా పరిశీలిం చాలన్నారు.శిఖం భూమి, ప్రభుత్వ భూమి,గ్రామ కంఠం,హై టెన్షన్ వైర్లు,ఇరిగేషన్ కాలువ పక్కన, భూసేకరణ చేసినభూమి వంటివి ఉంటే తిరస్కరించాలని లేని పక్షంలో క్రమబద్ధీకరించేందుకు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజే ఎల్ టి పి సి లతో సమావేశం ఏర్పాటు చేసుకొని మ్యాప్‌లు తీసుకొని సంభందిత లేఅవుట్ లేదా ఫ్లాటు యజమానికి ఫోన్ చేసి మాట్లాడి క్రమబద్ధీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల్లో కలిసి దాదాపు 45వేల ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్రమబద్ధీకరిం చేందుకు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిష నర్లు ఆదేశించారు. వారంలో కనీసం 100 పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి మున్సిపాలిటీలో వారానికి 200 పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ధారించారు.విలీన గ్రామాల్లో ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డిటిసిపి లే అవుట్ గురించి వివరిస్తూ డ్రాఫ్ట్ లే అవుట్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు వచ్చిన 30 రోజుల్లో తుది లే అవుట్ ఆమోదించాలని ఇందుకు టెక్నికల్ ఆఫీసర్, సైట్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్‌లు తమ లాగిన్ లో వచ్చిన వాటిని పరిశీలించి జిల్లా కమిటీకి పంపించాలని సూచించారు. ఆర్డీఓ,పంచాయతీ రాజ్,రోడ్లు భవనాలశాఖ, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమ నివేదికలను సకాలంలో ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ డి.ఈ సీతారామస్వామి,మున్సిపల్ కమిష నర్లు, టిపిఒలు, డిటిలుతదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# గట్టు అభివృద్ధి కోసం రైతులు సహకరించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



కలెక్టర్‌తో మాట్లాడుతున్న రైతులు

**గద్వాల, ఆగష్టు 22, ప్రభాత వార్త:** గట్టు అభివృద్ధి కోసం, భారత్ మాల రోడ్డు నిర్మాణ పనులకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం గట్టు మండల తహసీల్దార్ కార్యాలయంలో హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మూఖా ముచగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు మిగులు భూములకు సర్వీస్ రోడ్డు, బ్రిడ్జి ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని, రైతులకు నష్టపరిహారం క్రింద రైతుల కోరిక మేరకు రెండో విడతగా పది రోజులలో డబ్బులను అందేలా తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్వే నెంబర్ 300 మాచర్ల నుండి అరగిద్దకు రోడ్డు లింక్ కల్పిస్తామన్నారు. బ్రిడ్జి, అండర్ పాస్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరన కార్యాలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్.హెచ్.ఎ.ఐ మేనేజర్ కోట బాబు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్‌ఓఆర్ చట్టంపై 23న అభిప్రాయ సేకరణ: జిల్లా కలెక్టర్

**గద్వాల, ఆగష్టు 22 ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పాటు చేయనున్న రెవెన్యూ యాక్ట్ (ఆర్ఓఆర్) చట్టం -2024 పై అభిప్రాయ ఏకరణ కొరకు జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజెన్లతో సమావేశం నిర్వహిస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 న (శుక్రవారం) సాయంత్రం 4:00 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశంలో సీనియర్ సిటిజన్లు, మేధావులు, రైతు సంఘాల సభ్యులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి వారి అమూల్యమైన సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందరూ ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని చట్టాన్ని పక్కాగా అమలుపరిచేందుకు తమ సూచనలు, సలహాలను అందజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

# రుణం రణం..

- షరతుల్లేకుండా రుణమాఫీ అమలు చేయాలంటూ టిఆర్‌ఎస్ శ్రేణుల రైతుధర్నా
- ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు
- రైతులను మోసం చేసిన కాంగ్రెస్ : మాజీ మంత్రి వి. శ్రీనివాస్
- చరిత్ర లేకుండా రుణమాఫీ అమలు చేయాలి : బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 22 ప్రభాతవార్త :** షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ కూడలిలో నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో రుణమాఫీ, రైతుబంధు, విత్తనాలు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లమీద ఒట్లు పెట్టి మోసం చేసి, రకరకాల ఆంక్షలు పెడుతూ కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేస్తారన్నారు. రుణమాఫీ కాలేదని రైతుబంధు రాలేదని, కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీలకతీతంగా పోరాటం చేద్దాం, ఐక్య పోరాటాలు చేస్తే ప్రభుత్వం దిగివస్తుందని చెప్పారు. అనంతరం న్యూటౌన్‌లోని బ్యాంకు వద్ద రుణమాఫీ కాలేదని వచ్చిన రైతులతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. నిరసనలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రెహమాన్, ముడా మాజీ ఛైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ మాజీ ఎంపిపి బాలరాజు, రైతు సమితి అధ్యక్షులు గోపాల్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్‌నగర్ మండల అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, హన్వాడ పార్టీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు తాటిగణేష్, అనంతరెడ్డి, పటేల్ ప్రవీణ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- మహబూబ్‌నగర్ బాలుర జూనియర్ కళాశాలలో మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ శిక్షణ ప్రారంభం
- సొంత నిధులతో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యెన్నం



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్రబోయి



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు22 ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే సంకల్పమే నేటి ఎంసెట్, నీట్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఎంవిఎస్ జూనియర్ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలకు శిక్షణ తరగతులను అందించాలనే లక్ష్యంతో తన సొంత నిధులతో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బాలుర జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలలో ఉచితంగా 200ల మంది విద్యార్థులకు (బాలురు 100, బాలికలు 100)లకు అందించే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎప్పుడూ చిన్నగా ఆలోచన చేయకూడదని, చిన్నగా ఆలోచన చేయడం ఒక పెద్ద నేరమని, కృషి పట్టుదల, ఆత్మస్థైర్యం ఉండాలని, మీరందరూ రానున్న రోజుల్లో రోల్ మోడల్‌గా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సక్సెస్ ఒక్క రోజులో సాధ్యం కాదని, ఎంతో ప్రణాళికాబద్ధంగా సాగితేనే అది సాధ్యమవుతుందని, ఒక విద్యార్థి సంవత్సర కాలం నష్టపోతే జీవిత కాలాన్ని విద్యార్థులు నష్టపోతారని అసెంబ్లీలో కూడా మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మనముందే ఎందరో సక్సెస్ సాధించి రోల్ మోడల్స్‌గా ఎదిగిన వారు చాలా మంది ఉన్నారని అందులో మన జిల్లా కలెక్టర్ ఒకరని, అందుకే 8,9,10వ తరగతిలోనే మంచి లక్ష్యం నిర్ణయించుకుని మీరు కూడా రోల్ మోడల్‌గా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మహబూబ్‌నగర్ ప్రజలు పెద్ద మనసున్న వారని, ఎందరో సహకారంతో ఈ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రిషి జూనియర్ కళాశాల, ప్రతిభ జూనియర్ కళాశాల వారి సహకారంతో మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్స్‌ను నిష్ణాతులైన అధ్యాపకులను కూడా ఈ కళాశాలల యాజమాన్యం ఈ శిక్షణ తరగతులను నిర్వహించుటకు సహకారం అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాని అన్నారు. తరగతి గదులను అధునాతనంగా రూపొందించేందుకు సహకారం అందించిన జిల్లాకలెక్టర్ విజయేందిర బోయిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. అనంతరం మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్స్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆవిష్కరించి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. తరువాత శిక్షణ తరగతులు నిర్వహించే తరగతి గదులను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, డిఐఇఓ ఉమా మహేష్, ప్రిన్సిపాల్ భగవంతాచారి, కౌసర్ జహాన్, భీంరెడ్డి,రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్రామయ్య, రాజేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

- ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి
- ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సాధారణ విద్యార్థుల కంటే తక్కువ కాదు.
- భవితా కేంద్రాలను ఉపయోగించుకోవాలి
- మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 22 ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై దృష్టి సారించి వారు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబ్‌నగర్ డీఈఓ రవిందర్ సూచించారు. తెలంగాణ సమగ్ర శిక్ష, భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలిమ్కో ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల గుర్తింపు, నిర్ధారణ శిబిరం పట్టణంలోని సమగ్రశిక్ష సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు ప్రభుత్వం అనేక రకాలైన కార్యక్రమాలను చేపడుతుంది. వీటిని ఉపయోగించుకుని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రులు ఆ విద్యార్థుల బాగుకోసం వారి ఆరోగ్యం కోసం కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేసి ఈ రిజర్వేషన్లను ఉపయోగించుకుని వారు ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో స్థిరపడేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో భవితా కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో విద్యార్థులకు కావలసిన జీవన నైపుణ్యాలను నేర్పిస్తున్నామని తద్వారా ఆయా విద్యార్థులను మెయిన్ స్ట్రీమ్ చేసి రెగ్యులర్ పాఠశాలలకు పంపించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రతి శనివారం ఇంటి ఆధారిత విద్యను అందిస్తున్నామని విద్యార్థులను జీవన నైపుణ్యాలు సొంతంగా చేసుకునేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ క్యాంపులో వారికి కావలసిన ఉపకరణాలను గుర్తించి, నిర్ధారణ చేసి ఆయా విద్యార్థులకు రానున్న ఒకటి రెండు నెలల్లో క్యాంపు నిర్వహించి ఉపకరణాలను అందజేస్తామని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఓపికతో ఆయా విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధతో వారి బాగుకోసం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీఎంఓ బైకాని బాలుయాదవ్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రత్యేక విద్యార్థులు రాణించాలని ప్రభుత్వం వీరందరికి అవసరమైన ఉపకరణాలు అందిస్తుందని వీటిని వినియోగించుకుని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు జీవితంలో వాళ్ళు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ శిబిరానికి 17 మండలాల నుండి వచ్చిన 6 నుంచి 18 సంవత్సరాల దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలను నిర్ధారణ చేయడం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 296 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్‌సింగ్, మెడికల్ ఆఫీసర్ డా. అస్గర్‌అలీ, డా.సుప్రియ గిరిష్ మిత్ర, ప్రధానోపాధ్యాయుడు సేవియానాయక్, అలింకో వైద్య నిపుణులు విలీన విద్యా రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాస్, రఘుబాబు, రవిందర్, మైబన్న పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలని రాస్తారోకో



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 22 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కొలకత్త వైద్యురాలు హత్యాచార ఘటనకు నిరసనగా మెడికల్ కళాశాల విద్యార్థులు గురువారం రోజు ఉదయం తరగతులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా జనరల్ ఆసుపత్రి ఆవరణలో మెడికల్ కళాశాల విద్యార్థులు న్యాయం కావాలంటూ ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి మెడికల్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకొని పెద్ద ఎత్తున ముట్టడించి రాస్తారోకో నిర్వహిం చారు. అనంతరం మానవహారంగా వైద్య విద్యార్థులు నిలబడి మధ్యలో మృతి చెందిన కొలకొత్త వైద్య విద్యార్థి ఘటనపై -మిగతా4లో..

# పండగకు ఊరికి వెళ్లి కానరాని లోకాలకు..

- లారీ క్రింద పడి తల్లి కూతుర్ల మృతి
- తల్లి ఊరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా జడ్చర్ల మండలం గోప్లాపూర్ వద్ద ప్రమాదం
- రోడ్డుపై నిరసనకు దిగిన కుటుంబ సభ్యులు



రోడ్డుపై పడి ఉన్న మృతదేహాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 22 ప్రభాతవార్త :** రాఖీ పండగ బోనాల సందర్భంగా తల్లి ఊరికి వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తల్లి కూతుర్లు మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్ గేట్ సమీపంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే గురువారం ఉదయం గోప్లాపూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కూతుర్లు ఇద్దరు మృతి చెందారు. దళిత కులానికి చెందిన బెల్లంరేఖ తన తల్లి ఊరైన నాగం కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల ఎదిరేపల్లిలో జరిగిన రాఖీ పండగ, బోపాల పండగకు హాజరై తన సోదరుడైన రవికి రాఖీ కట్టింది. అనంతరం తిరుగు ప్రయాణంలో జడ్చర్ల నుండి లింగంపేటకు తన సొంత మరిది అయిన ఆంజనేయులు బైక్‌పై వెనకాల కూతురుతో సహా కూర్చొని ప్రయాణం చేస్తున్నది. ఈ క్రమంలో తమకంటే ముందుగా యూరియా బస్తాల లోడుతో వెళ్తున్న లారీని బైక్ ఓవర్ టేక్ చేయబోయి లారీ వెనకటైర్ల కింద పడ్డారు. ఈ ప్రమాదంలో బెల్లం రేఖ(25) ఆమె కూతురు సాత్విక (4)లపై నుండి వెళ్లడంతో ఇద్దరి శరీరాలు నుజ్జునుజ్జు అయ్యిఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.ఆమెకు భర్త చెన్నకేశవులు ఉన్నారు.ఇదిలా ఉండగా బైక్ నడుపుతున్న ఆమె మరిది ఆంజనేయులు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమా దంలో లింగంపేట వాసులుతల్లి కూతురు ఇరువురు మృతి చెందడంతో గ్రామంలోవిషాదఛాయలు నెలకొన్నాయి.దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాలతో రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. జడ్చర్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు

## మరణించిన ఏఆర్ఎస్ఐ సతీమణికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



మరణించిన ఏఆర్ఎస్ఐ సతీమణికి చెక్కును అందిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల ఆగష్టు 22 ప్రభాతవార్త:** జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కేవస్ సురేష్‌బాబు ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య సువర్తమ్మకు కార్పస్ ఫండ్ కింద 50 వేల రూపాయలు చెక్‌ను, విడో ఫండ్ క్రింద పది వేల రూపాయల చెక్ ను గురువారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు , తమ ఛాంబ ర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన అధికారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియ జేశారు. పోలిసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు వారి కుటుం బాలకు అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ నయీం, ఎఆర్ఎస్ఐ భార్య సువర్తమ్మా, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 5లక్షల ఎల్‌ఓసి కాపీని అందించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల ఆగష్టు 22, ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గ రాజోలు మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ అవైస్ ఆపరేషన్ నిమిత్తం 5 లక్షల రూపాయల ఎల్.ఓ.సి కాపీని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారికి అందించారు.

## వివాదంలో ఉన్న రెండు ప్లాట్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



వివాదాస్పద ప్లాట్ల స్థలంలో నోటీసు బోర్డు ఏర్పాటు చేస్తున్న పోలీసు, రెవెన్యూ సిబ్బంది

**ఖిల్లాఘణపురం ఆగష్టు22 ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 6/2ఎ ఫ్లాట్ నెంబర్ 19, 20 రెండు ఫ్లాట్ లకు సంబంధించి గత కొంతకాలంగా ఎండి జియో మోహి నుద్దీన్ రాళ్ల కృష్ణయ్య, కే కార్యనాయక్ ఇరు వర్గాల వారి మధ్యన కోర్టులో పంచాయతీ నడుస్తున్నది ఇటీవల వీరు తరచూ ఘర్షణ పడుతుండడంతో శాంతిభద్రతలకువిఘాతం కలిగిస్తున్నారని ఎస్సై శ్రీహరి భారతీయ నాగరిక సురక్ష సంహితలోని సెక్షన్ 164 ప్రకారం ఎమ్మార్వో పాండు నాయక్ కు రిక్విజిషన్ ఇవ్వగా వనపర్తి ఆర్డీఓకు సిఫారసు చేశాడు. వివాదాస్పదంలో ఉన్న రెండు ఫ్లాట్లను ప్రభుత్వం ఆధీనంలోకి తీసు కుంటు న్నట్లు గత నెల 31న ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీఓ ఉత్తర్వుల ప్రకారం ఎస్సై ఎమ్మార్వో తమ సిబ్బందితో వెళ్లి ఫ్లాట్ల స్థలంలో నోటీసు బోర్డును ఏర్పాటు చేశారు. ఇకముందు ఎలాంటి కట్టడాలు నిర్మించిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై శ్రీహరి తెలిపారు. వీరితోపాటు ఎస్సై సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి రవితేజ ఉన్నారు.

## రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తాం

● వ్యవసాయ అధికారులకు సహకరించాలి : మండల వ్యవసాయ అధికారి రమేష్



రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి రమేష్

**ఉప్పునుంతల, ఆగష్టు 22 ప్రభాతవార్త:** రెండు లక్షలలోపు రుణమాఫీ కాని రైతులు వారి క్లస్టర్ పరిధిలో ఉన్న మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని మండల రైతులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ కోరారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఉన్న రైతు వేదికలో రైతులతో ముఖాముచ నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ కార్యక్రమం విజయవంతంగా సాగిన, కొంత మందికి రాలేకపోవడంతో వారు ఆధార్ కార్డులను తీసుకుని సమీప ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. రుణమాఫీ కాని రైతులకు 4వ దఫా అవకాశం ఉందని, సాంకేతిక కారణాలతో కొంత మందికి రాలేదని వారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకంలతో వారి వారి క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు రైతు వేదికల వద్ద ఉన్న మండల విస్తీర్ణాధికారులను సంప్రదించాలని సూచించారు. మండల రైతులు మండల వ్యవసాయ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రమేష్‌తో పాటు, మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల విస్తీర్ణ అధికారిణి మంజుల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల వాసికి బెస్ట్ మోటివేషనల్ ట్రైనర్ అవార్డు



బెస్ట్ మోటివేషనల్ ట్రైనర్ అవార్డుకు ఎంపికైన మల్లేష్

**ఉప్పునుంతల, ఆగష్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బిసి కాలనీకి చెందిన మేడమోని మల్లేష్‌కు బెస్ట్ మోటివేషనల్ ట్రైనర్ అవార్డుకు ఎంపికైనట్లు మల్లేష్ తెలిపారు. బెస్ట్ అచీవర్స్ అవార్డు 2024లో భాగంగా ఇటీవల ఢిల్లీలో ప్రకటించిన బెస్ట్ అచీవర్స్ జాబితాలో మల్లేష్‌కు చోటు దక్కినట్లు తెలిపారు. ప్రశంసా పత్రం బెస్ట్ అచీవర్ అవార్డు బహూకరించినట్లు తెలిపాడు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మెళకువలను నేర్పించట్లు ఆయన తెలిపారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి ప్రేరణ తరగతులను నిర్వహించినట్లు చెప్పారు. జీవితంలో ఒత్తిడిని తట్టుకుని సమస్యలను ఎలా అధిగమించాలో తన ప్రేరణ తరగతులతో వివరించినట్లు ఆయన తెలిపారు. క్షణికావేశంలో జరిగే ఆత్మహత్యల నివారణకు తనవంతు పాత్రను పోషించి జీవితంపై మక్కువ పెరిగేలా తరగతులు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

## రైతుల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి

**ఉప్పునుంతల,ఆగష్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతు రుణమాఫీకి రైతులు నరకయాతన అనుభవించారని గుర్తు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలోనే తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, హామీని పూర్తి చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ అని రైతులకు ఆశచూపి ఐదు సంవత్సరాల్లో రైతులకు నరకయాతన కెసిఆర్ ప్రభుత్వం కాదా బిజెపి కేంద్ర ప్రభుత్వంలో ఉండి రైతులకు చేసింది ఏమిటంటే వారికే తెలియాలి. రుణమాఫీపై మాట్లాడే వ్యక్తులు వివేకం ఉండాలని ఎద్దేవా చేశారు. కెటిఆర్, బండి సంజయ్ ఇద్దరు ఒకేమాటపై ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీపై నాలుగు విడతల్లో పూర్తి చేస్తున్నామని ఒకేసారి లక్షపైన రైతులకు రుణ మాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. రైతు రుణమాఫీ సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులకు దరఖాస్తు ఇవ్వాలని వెంటనే వ్యవసాయ అధికారులు సమస్యను పరిష్కరిస్తారని రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారమే రుణమాఫీ చేశారన్నారు.

## నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద



కల్వరాళ్ల మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

**వీపనగండ్ల ఆగష్టు 22 ప్రభాతవార్త:** మండలంలోని కల్వరాళ్ల గ్రామంలో నాటుదాం ఒకచెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా కల్వ రాళ్ల గ్రామంలో చెట్లనుగురువారం మండల ఎంపీడీఓ శ్రీని వాసరావు ఏపీఓ శేఖర్‌గౌడ్ పాల్గొని చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత చేపట్టాలని ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే పచ్చదనం ఏర్పడుతుందని మొక్కల అభివృద్ధి మనిషికి ప్రాణవాయువు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా టూరిజం శాఖ అధికారి కల్వరాళ్ల నరసింహ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో పచ్చదనమే లక్ష్యంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా కల్వరాళ్ల గ్రామ రైతు వేదిక దగ్గర మొక్కలు నాటారు. గ్రామంలోప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి గ్రామాన్ని పచ్చదనంగా మార్చా లని వారు పిలుపునిచ్చారు. కల్వరాళ్లగ్రామ పంచాయతీకార్యదర్శి కురుమన్న, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, అంగన్‌వాడీ, ఆశావర్కర్ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువజన కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై రాజకీయాలు తగవు

రైతుల గురించి బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు : కాంగ్రెస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట ఆగష్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పూర్తి చేసిన ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేయడానికి ప్రతిపక్షాలకు తగవు అని కాంగ్రెస్ వనపర్తి జిల్లా కార్యదర్శి బోయేజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రూ.2 లక్షల్లోపు రుణామాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించిన ప్రకారం అర్హులందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశ చరిత్రలో కనివిని ఎరగని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. పదేండ్లు రైతుల గురించి పట్టించుకోకుండటిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలతో ధర్నాలు చేయడం సిగ్గు చేటని అన్నారు. అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీల నేతలు సోయి లేకుండా ఇవాళ ధర్నాలతో రైతుల పేరు చెప్పి దొంగ జపం చేస్తున్నారని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రుణమాఫీ చేస్తామని చెప్పుకుంటూ ఎన్నికల ముందు ఒక లక్ష చేస్తామని చివరకు వారు బూటకపు మాటలతో రాష్ట్రంలో విలువైన భూములను తాకట్టుపెట్టి మోసం చేసి వారు చేసిన మాఫీ వడ్డీలకే సరిపోయిందని దీనికి ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ లో ఏ ఒక్క రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుటుందని బ్యాంకుల తప్పిదాలు, సంకేతిక కారణాలవలనే రుణమాఫీలె కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అందరికీ రుణ మాఫీ అయ్యేదాకా ఈ ప్రక్రియ కొనసాగుతూ అర్హులైన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు దరఖాస్తు అందజేయాలి వారు నిర్ధారించిన తర్వాత ఆయా ఖాతాలకు రుణమాఫీ డబ్బులు చెల్లిస్తారని తెలిపారు. అప్పులు చేసి పంట సాగు చేసి నష్టపోతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణామాఫీ అమలుచేసి ఇప్పటికే సుమారు రూ. 18 వేల కోట్ల మాఫీతో 22 లక్షల రైతు కుటుంబాలు అప్పుల ఊబి నుంచి ప్రభుత్వం బయటపడేసిందని మాఫీ కానీ పైన వాటిపైన దృష్టి పెడుతున్న ప్రభుత్వాన్ని స్వాగతించవలసిన అవసం ఉందని అన్నారు. టిఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని రైతులు తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని తెలియజేస్తూ ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జెసిబి రాములు, జెఎం మిషేక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షుడు ముస్తాఫా, ముంత సాయిలు యాదవ్, పస్పుల రమేష్, సాయి కుమార్ యాదవ్, వెంకటేష్, బొందల ప్రశాంత్ రానా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవ్వాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



రైతులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**కొత్తకోట ఆగష్టు 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రునమాఫీ రెండు లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో వ్యవసాయ రైతులతో మాట్లాడడం జరిగింది, రాష్ట్ర మొత్తంగా 74 లక్షల మంది రైతులు ఉండగా అందులో 42 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా 32 లక్షలు రైతులకు రుణమాఫీ అందించడం లేదని ఆరోపించారు. జిల్లాలో వీపనగండ్ల మండలంలో 4000 రైతు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని అందులో ప్రభుత్వం2000 మంది రైతులకు రుణమాఫీ చేసిందని మిగతా రెండు వేల రైతులకు రుణమాఫీ చేయలేదని పానగల్ మండలంలో మూడు వేల రైతు ఖాతాలు ఉండగా 1300 మాత్రమే రుణమాఫీ అయిందని 1700 మంది రైతు ఖాతాలకు రుణమాఫీ జరగలేదని దీని పట్టిస్తే జిల్లాలో ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన చెప్పారు. రైతుల రుణమాఫీ ఖాతాలకు 31 నిబంధనలు పెట్టడం జరిగిందని వాటిని సడలింపు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు రుణామాఫీ కొరకు బ్యాంకుల చుట్టూ సొసైటీల చుట్టూ తిరుగుతూ చాలా మంది రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వము హయంలో ధరణిలో ఫోర్జరీ జరిగిందని వాటిని మార్చేందుకు భూమాత పేరుమీద రికార్డులు మార్చేస్తామని ఆ సమస్య కూడా పెండింగ్లో ఉందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 45శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ 31 వేల కోట్లు మాఫీ చేస్తామని జీఓ నెంబర్ 567 ను విడుదల చేయడం మూడు విడుతలుగా రుణమాఫీ చేస్తే అందులో 45శాతం మాత్రమే రైతుల రుణమాఫీ జరిగిందని విమర్శించారు. కొత్తగా బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదు వెంటనే కొత్తగా రైతులకు పంట రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి, సిపిఎం మండలకార్యదర్శి బొబ్బిలి నిక్సన్, నెల్లూరి కురుమన్న, బాలస్వామి, ఎం కురుమన్న, యాదయ్య, రాములు, వెంకటేశు, నాగేంద్రం, రాజు, శాంతయ్య పాల్గొన్నారు.

# ఘనంగా రావుల వెంకట్ రంగారెడ్డి వర్ధంతి

హాజరైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు



వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

**కొత్తకోట ఆగష్టు 22 ప్రభాతవార్త :** మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి సోదరుడు రావుల వెంకట్ రంగారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు కానాయపల్లి గ్రామములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై వెంకట్ రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఎం.పి రావుల వరలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, సోదరి విజయమ్మ, వెంకట్ రంగారెడ్డి కుమారులు రావుల కిషోర్, రావుల కిరణ్ పలుసేవా కార్యక్రమాలకు శ్రీకాం చుట్టారు. వనపర్తిలోని చేయూత ఆశ్రమంలోని 33 మంది విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమం నిర్వాహకులకు ఒక నెల సరిపడ సరుకులకు 15 వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా కానాయపల్లి తాండాకు చెందిన డేగావత్ అంజనేయులు మనెమ్మ కూతురు గిరిజ ఇటీవల ఎం.బి.బి.ఎస్ సీటు సాధించినందుకు రావుల అభినందించి ఆమె చదువు కోసం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కానాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 111 మంది విద్యార్థులకు షూ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, గాడిల ప్రశాంత్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఎం.డి గౌస్, వహీద్, నందిమల్ల రమేష్, ఉంగ్లమ్ తిరుమల్, మోట్ రాజు, గోవర్ధన్, వాకిటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ధర్నాలో మాట్లాడుతున్న మాజీ జెడ్పిటీసి శామల, సర్పంచ్‌ల సంగం అధ్యక్షులు హన్మంతు నాయుడు

**గద్వాల , ఆగష్టు 22, ప్రభాతవార్త:** రైతులందరూ 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురు వారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎదురుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎదురుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా గద్వాల నియోజకవర్గంలోని రైతులందరికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లతో కలిసి, బాసు శ్యామల, హనమంతు నాయుడు పాల్గొని, రైతులతో కలిసి అధికారులను వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాసు, శ్యామల, హనమంతు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 శాతం మంది రైతున్నలకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని చెబుతుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతులను అయోమాయానికి గురిచేస్తున్నారన్నారు. ఈ ధగా ప్రభుత్వంలో అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలకు మోసం చేసినందుకు రాష్ట్రప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. అందరికీ వెంటనే రుణమాఫీచేయాలని అప్పటిదాకా ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. రెండు లక్షల వరకు అందరికి రుణమాఫీ అయిందని ముఖ్యమంత్రి చెబుతుంటే, మంత్రులు మాత్రం ఇంకా రుణ మాఫీ కార్యక్రమం కొనసాగుతుంది అని చెబుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు రుణమాఫీ అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రుణమాఫీ కోసం 40 వేల కోట్లు అవసరమని సిఎం చెప్పారని కానీ క్యాబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం 18 వేల కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం కళ్ళు తేరచాలని వారు అన్నారు. రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు అంతక ముందు, తెలంగాణ తల్లి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్ రాములు, కురువ విజయ్ కుమార్, పటేల్ జనార్ధన్ రెడ్డి, ఏన్ జయరాం రెడ్డి, గుమ్మ గోవర్ధన్, టవర్ ముక్బాల్, బీచ్పల్లి ముని, రంగు మద్దిలేటి, శ్రీనివాస్, మల్లికార్జున్, వినోద్, బాసు గోపాల్, సత్యారెడ్డి, తిమ్మప్ప గౌడ్, బాసు బొజ్జయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం!

● మండల పంచాయతీ అధికారి నారాయణ



మొక్కలు నాటి నీరు పోస్తున్న అధికారులు, నాయకులు

**ఉప్పునుంతల,ఆగష్టు 22 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల పంచాయతీ అధికారి నారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో నాటుదాం ఒక్క మెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమంపై మండల కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఎంపిఓ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యంతో మొక్కలు నాటి నీరుపోసి సంరక్షించుకోవాలని దీంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి సుగమమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ నారాయణ, మండల వ్యవసాయ అధికారి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జీవన్, మండల విస్తీర్ణ అధికారిణి మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 21.3 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర,ఆగష్టు 22 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం గురువారం నాటికి 21.3 ఫీట్లకు చేరింది. జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్ సాగర్ లోకి తరలింపు కొనసాగుతుంది. అలాగే ప్రాజెక్టునుండి ఆయకట్టుకుకుడి, ఎడమ కాలువలద్వారా నీటిసరఫరాకూడ కొనసాగుతుంది .కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

## ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**వీపనగండ్ల ఆగష్టు22 ప్రభాతవార్త:** మండలంలోని సంగినేనిపల్లి గ్రామములో గతవారం అనారోగ్యంతో మరణించిన ఎరుకలి శ్రీను కుటుంబసభ్యులకు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఆర్థిక సాయం ఆ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ చేశారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి శ్రీను భార్య రాధమ్మకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంగినేనిపల్లి గ్రామంలో పేదలు ఆర్థిక ఇబ్బందులతో ఎదుర్కొంటూ తమ కుటుంబాలను పోసించలేని స్థితిలో ఉన్నటువంటి వాళ్లకు అనేక మందికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేగాక కొంతమంది కుటుంబ పెద్దలను కోల్పోయిన సందర్భంలో కూడా వారికి కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర వికలాంగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్ మాట్లాడుతూ ఎరుకలి శ్రీను ఆకుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడానికి అతని కుటుంబానికి కాస్త ఊరట చెందడం కోసం ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆర్థిక సహాయం అందించినందుకు శ్రీను కుటుంబ సభ్యులు ఇద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రకంటి చారిటబుల్ సభ్యులు ఇంద్రకంటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల కురుమయ్య, ఉడుత కురుమయ్య, ఎరుకలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష

**గోపాల్ పేట, ఆగష్టు22, ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలానికి చెందిన జనార్దన్ తండ్రి గోపాల్ అను నిందితుడికి పలు కేసులలో వనపర్తి సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి జానకి గురువారం తీర్పు ఇచ్చారని గోపాల్ పేట ఎస్ఐ హరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు గతంలో కలర్ టీవీ పోయినదని, ఒక కిరాణం షాప్ దగ్గర, ఒక ఇంటి దగ్గర ఆగి ఉన్న బైకును దొంగిలించాడని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారని, కోర్టులో వాదనలు జరిపి తర్వాత వనపర్తి సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి జానకి పలు సెక్షన్స్ కింద జైలు శిక్ష, 200 రూపాయల జరిమానా విధించారని తెలిపారు.

## కాటన్ మిల్‌లో క్షయవ్యాధి పరీక్షలు

**భూత్పూర్, ఆగష్టు22, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతులమడుగు శివారులో ఉన్న ఎంఎస్ఆర్ కాటన్ మిల్‌లో గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఎండి రఫీక్ ఆదేశాను సారం స్థానిక భూత్పూర్ పీహెచ్‌సీ వైద్య బృందం క్షయవ్యాధి పరీక్షలు నిర్వహించినట్లు సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ తెలిపారు. మిల్‌లో పనిచేస్తున్న 109మంది కార్మికులకు క్షయవ్యాధి పరీక్షలు నిర్వహించినట్లు సీహెచ్ఓ తెలిపారు. ఈ కార్య క్రమంలో పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్‌తో పాటు డాక్టర్ రాధిక, పీఎండీటీ కోఆర్డినేటర్ గోపాలకృష్ణ, టీబీ అలెట్ ఇండియా జిల్లా మేనేజర్‌రాజు, సత్యప్రసాద్, ఫీల్డ్ మేనేజర్ ఎమ్మెస్సార్, కాటన్ మిల్‌జీఎంఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**మూసాపేట,ఆగష్టు 22 ప్రభాతవార్త:** మండలంలోని చక్రాపూర్ గ్రామ కనాక్కపూర్ తండాకు చెందిన కాట్రవత్ శంకర్ నాయక్ అనారోగ్యంతో బుధవారం మరణించాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, చక్రాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఆర్థిక సహాయం మృతుడి భార్యకుఅందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గంటెల బ్రహ్మయ్య, గురకొండ ఆంజనేయులు, ఉప్పరి చిన్నమల్లన్న, ఉప్పరియాదయ్య, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, హేమ్య నాయక్, కాలియానాయక్, కుర్వరాజు పాల్గొన్నారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు రైతుల వినతి

**వీపనగండ్ల ఆగష్టు 22 ప్రభాతవార్త:** సింగోటం గోపాల్‌దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ భూములు కోల్పోతున్న బాధితులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ తెలియజేశారు. మండంలోని బొల్లారం గ్రామానికి చెందిన భూ నిర్వాసితులకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు 25లక్షలు ఇవ్వాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని భూసేకరణ స్పెషల్ కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం సరైన నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. గతంలో మల్లన్న సాగరు, ఇతర ప్రాజెక్టుల కింద 20 లక్షల నుండి 25 లక్షల వరకు రూపాయలు నష్ట పరిహారాలు ఇచ్చారని 2013 భూ సేకరణ చట్టం ద్వారా బహిరంగ మార్కెట్ కు అదనంగా నాలుగు ఇంతలు కలిపి నష్టపరిహారం ఇవ్వాలన్నారు, ఎకరాకు 25 లక్షల రూపాయలు నష్టపోయారని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో భీమా, కెఎల్ఐ కాలువల్లో మండలంలోని గ్రామాల రైతులు అధికారులు మొదటగా సంతకం పెట్టించుకుని తర్వాత రేటు పెంచెస్తామని చెప్పి భూములు ఇచ్చిన రైతులు బాగా నష్టపోయారని వారన్నారు. ఆ రకంగా కాకుండా ఈ రైతులకు ముందుగానే రేటు ఫిక్స్ చేసి ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు. నష్టపరిహారం సరైన పద్ధతులలో ఇవ్వకపోతే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. స్పెషల్ భూ సేకరణ కలెక్టర్ మాట్లాడుతూ మీరిచ్చిన వినతిపత్రం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు వీ కృష్ణయ్య, నాయకులు కురుమయ్య, శ్రీనివాసులు, వెంకటయ్య, కృష్ణయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిణిగా శోభారాణి

**వెల్దండ, ఆగష్టు22 ప్రభాతవార్త:** వెల్దండ మండల వ్యవసాయాధికారిణిగా శోభారాణి బాధ్యతలు చేపట్టారు. వెల్దండ మండలంలో విధులు నిర్వర్తించిన ఏఓ మంజుల కల్వకుర్తి డివిజన్‌కు టెక్నికల్ ఈఓగా బదిలీ అయ్యారు. ఊర్కొండ మండలంలో ఏఓగా విధులు నిర్వర్తించిన శోభారాణి వెల్దండ మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకుఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, రుణమాఫీపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వారం రోజుల్లో యాప్ అందుబాటులోకి వస్తుందని, రుణమాఫీ కాని రైతులందరికి రుణమాఫీ చేస్తామన్నారు.



# బిఆర్ఎస్ రైతు ధర్నా

● షరతుల్లేకుండా రుణమాఫీ అమలు చేయాలంటూ టిఆర్ఎస్ శ్రేణుల రైతుధర్నా

● ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

## రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

◆ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మక్తల్ టౌన్,ఆగష్టు 22 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుందరికి రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అంబేద్కర్ చౌరస్తా దగ్గర బిఆం ఎస్ రైతుధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసమని, పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అబద్ధమని మేనిఫె.స్టోలో మాట ఇచ్చి చేసిన అతిపెద్ద మోసపూరి తమైందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది. 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసిలో చెప్పింది 49 వేల 500ల కోట్లు, కేబినెట్‌లో చెప్పింది 31 వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26 వేల కోట్లు. మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు మాత్రమేనని కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47లక్షలు అయితే ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించినట్లుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు, లబ్ది చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమేనని అన్నారు. బిఆర్ఎస్ మొదటిసారి చేసిన లక్ష రుణ మాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్ల మాఫీ చేసిందని, అప్పుడు లక్ష వరకు రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షల మాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయిస్తామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అందుకే లక్షలాది రైతు పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశిరెడ్డి, టౌన్ అధ్యక్షులు చిన్నహన్మంతు, మాగ నూరు మండల సింగిల్ విండో ఛైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ రాజేష్‌గౌడ్, ఉట్కూర్ మాజీ జడ్పిటిసి మాగ నూరు మండలం అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఆత్మకూర్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, నర్వ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఉట్కూర్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు పూజారి కురుమయ్య, కృష్ణ మండల మాజీ వైస్ ఎంపిపి, మధుసూదన్‌రెడ్డి, మారుతిగౌడ్, కౌన్సిలర్ మొగులప్ప, జగ్గలిరాములు, గాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, మల్లారెడ్డి, హనుమంతురెడ్డి, సుదర్శన్‌గౌడ్, నాగభూషణ్, పారేవుల ఆశిరెడ్డి, శివప్ప, శంకర్‌గౌడ్, ఈశ్వర్‌యాదవ్, శివారెడ్డి, పల్లె మారప్ప, తరుణ్, సాగర్, రియాజ్, వన్నెకారి కృష్ణయాదవ్, సూతరి రవి, పల్లె మారెప్ప, అన్నిమండలాల బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

◆ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ◆



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల ఆగష్టు 22 ప్రభాతవార్త:** రైతులందరికీ షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసిన అర్హులైన రైతు లందరూ రుణమాఫీ జరగకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ పరంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపాలని పిలుపు ఇవ్వడంతో అందులో భాగంగా అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు పార్టీ నాయకులతో కలిసి అలంపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులందరికి ఒకసారి 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని కానీ అధికారంలోకి వచ్చి 8 నెలలకు రైతులకు 2 లక్షల రుణమాఫీ సక్రమంగా చేయకుండా ఆంక్షలు విధించిందని విమర్శించారు. 3 విడుతలుగా రుణమాఫీ చేసిన ఆంక్షలు పెట్టి పూర్తిగా రైతులకు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరో పించారు. రైతుల కు రుణమాఫీ అయ్యే దాకా బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరా డుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ మంజులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ మంజులకు వినతిపత్రం ఇస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే

## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

◆ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



దేవరకద్ర ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,ఆగష్టు 22 ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఆం క్షలులేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో గురువారం బీఆర్ఎస్ రైతుల పక్షాన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ నిరసన కార్యక్రమంలోమాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొ న్నారు.ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన ధర్నాలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు.మంత్రులు రైతుల రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఆల ఎద్దేవ చేశారు.ఇంకా 17లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందని ఓ మంత్రి అన్నారన్నారు.అయితే రుణ మాఫీ ఇంకా పూర్తికాలేదదని మరో మంత్రి అంటున్నారన్నారు.ఈ విధంగా రుణమాఫీపై పొంతన లేని విధంగా మాట్లా డుతున్నారన్నారు.42 లక్షల మంది రైతులకు గాను కేవల ం 22లక్షల మందదికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. ఇప్పటివరకు కేవలం 45శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మాజీ ఎమ్మెల్యే అన్నారు.ఇంకా 54శాతం మంది రైతులకు రుణమాఫీ డబ్బులు బ్యాంకుల్లో జమచేయలేదన్నారు.రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే ఆల అన్నారు.రైతులకు అండగా ఉంటామన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత:** ధర్నా అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలిగా వెళ్ళి రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల,మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్లకార్డులు చేతపట్టుని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్ యాదవ్, గుంతమౌనిక,మాజీయంపీటీసి ఉస్కిళ్ళ వెంకట్రా ములు, నరేందర్‌రెడ్డి,మున్నూర్ బాల్‌రాజ్,ఖదీర్, రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండ లాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మేం మాయమాటలు చెప్పి మభ్యపెట్టలే..

▸▸ రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతుబంధు ఇచ్చినం..

▸▸ కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేని రుణమాఫీ చేయాలి

▸▸ గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్ డిమాండ్



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న రజినీ, పార్టీ శ్రేణులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 22,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభు త్వం మాయమాటలు చెప్పి మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిందని, కానీ పంజాబ్‌ను దాటి వరిని అత్య ధికంగా పండించిన తెలంగాణ రైతులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి తెచ్చిందని గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు విధిం చి కొందరికే అమలు చేసిన రుణ మాఫీని నిరసిస్తూ రైతులతో కలిసి జడ్చర్లలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీలని చెప్పి, 420హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ముంచిందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, రుణమాఫీ కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డ సీఎం అయితే జిల్లాకు మేలు జరుగుతుందని ఆశించిన ప్రజలకు మొండి చేయి చూపించారని, బూతులు తిట్టడం తప్పా వేరే ఏం లేదన్నారు. పాలమూరు జిల్లాకు రావాలని, ప్రతి గ్రామానికి తిరిగి రుణమాఫీ ఎంత మందికి అమలుకాలేదో తెలుసుకుందామన్నారు. రైతులు అడకగ ముందే అన్ని ఇచ్చిన కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. వందశాతం రుణమాఫీ చేసే వారకు పోరు ఆగదన్నారు. అనంతరం సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుందర్శన్‌గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారికా రామ్మోహన్, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష



దీక్షలో చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**ఉప్పునుంతల,ఆగష్టు 22 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశానుసారం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సూచన మేరకు గురువారం మండల కేంద్ర మైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తా సమీపంలో ఉప్పునుంతల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రుణం పొందిన ప్రతి రైతుకు రెండు ల లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, చివరకు ఆంక్షలు విధిం చడం సరికాదని వారన్నారు. బ్యాంకు రుణం పొందిన ప్రతి రైతుకు రెండు లక్షల వరకు ఆంక్షలు లేని రుణమాఫీని వర్తింప జేయాలని వారు డిమాండ్ చేస్తూ భవిష్యత్ కాలంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ అండగా నిలుస్తుందని వారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని రైతు రుణ మాఫీ అయ్యేంత వరకు రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తా మని వారు హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, అచ్చంపేట వ్యవ సాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, ఉప్పు నుంతల గ్రామ కమిటి అధ్యక్షుడు మేడమోని శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు వాసురాంనాయక్, బిఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాజా, కొట్టె శ్రీనివాస్ యాదవ్, సుధాకర్‌రెడ్డి బింగి పర్వతాలు, బాలస్వామి పాల్గొన్నారు.



**అయిజ ఆగష్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గురువారం బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి పట్టణంలో తెలం గాణ చౌరస్తా నుండి పెట్రోల్ బంక్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెట్రోల్ బంక్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపా లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుమాఫీ విషయంలో విఫల మైందని చెప్పింది కొండంత చేసింది రవ్వంతని అన్నారు. రైతుల ను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులను క్షమా పణ చెప్పాలన్నారు అలాగే రుణమాఫీ విషయంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన 6 గ్యారంటీల విషయంలో ప్రజలను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పి సగం మంది రైతులకు మాత్రమే మాఫీ చేయ డంలో ఆంతర్యన ఏమిటని ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పటేల్ విష్ణువర్దన్ రెడ్డి, మహిళా నాయకులు మేర మ్మ, ప్రేమలత పల్లయ్య, తొత్తి నుండి దొడ్డి మాజీ సర్పంచ్ రామలింగంనవరాజ్ క్యాంపు మాజీసర్పంచ్ భద్రయ్య కొట్టు కనూర్ మాజీ సర్పంచ్ బిందాస్ జిల్లా మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ జమాలుద్దీన్ బైనపల్లి మూత్తార్ తాంగ్రపాడు మల్లేష్ పెద్దొడ్డి నరసింహులు సంకాపురం ఈశ్వరన్న తదితర టిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ తిలక్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

**గోపాల్‌పేట ఆగష్టు 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని గోపాల్‌పేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గోపాల్‌పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు ఈ సందర్భంగామండల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి డబ్బులు విడుదల కాకపోతే బ్యాంక్‌లు రైతులకు ఏలా రుణమాఫీ చేస్తాయని,రుణం తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని అన్నారు. అనంతరం తహశల్దార్ తిలక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**బిజినపల్లి,ఆగష్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో యాదవ్ రైతాంగాన్ని మోసం చేసిందని మండల టిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతుల రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ గురువారం నిరసన తెలిపి అనం తరం తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. రైతాం గానికి ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ఖరీఫ్ పంటకు రైతు భరోసికింద ఎకరాకు రూ.7500 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుకు పెట్టుబడి సాయం అందించాలని ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ అందించాలని ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ వాగ్దానాలను అమలు చేయకపోతే తమ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గంగనమోని కురుమయ్య, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మంగి విజయ్, పులెందర్‌రెడ్డి, శీర్ణంబాలస్వామి, గంగారం అశోక్, శ్రీనివాసులు, జహంగీరుద్దిన్,బత్తుల వెంకటేష్, సలాం బాలస్వామి,మహేష్, జంగం వెంకటయ్య,యాదయ్య, కృష్ణయ్య, ఎల్లయ్య, మాధవ రెడ్డి, శ్రీశైలంరెడ్డి, లక్ష్మయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.



## రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

◆ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్

◆ నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి







ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి

**నారాయణపేట టౌన్,ఆగష్టు 22 ప్రభాతవార్త:** ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి బోగస్ అని మేనిఫెస్టోలో మాటిచ్చినా అతిపెద్ద మోసం ఇదే అన్నారు. రుణమాఫీ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆందోళనలు, నిరసనలు ప్రారంభం అయ్యాయన్నారు. బ్యాంకుల చుట్టు అధికారుల చుట్టు తిరుగుతూ రైతులు మొరపెట్టుకుంటున్నారన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులకు న్యాయం జరగకుంటే నాయకులను గ్రామంలో తిరగనివ్వమని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల కమిటి మెంబర్లు, రైతుబంధు సమితి కమిటీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానంతో దగాపడ్డ రైతన్న

● మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు

**తెల్కపల్లి,ఆగష్టు 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 2 లక్షల రుణమాఫీ అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి రైతన్నలను దగా చేసిందని జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ మాధవరం హనుమంతరావు అన్నారు. తెల్కపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేయడంలో విఫలం అయినందుకు నిరసనగా రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తాకోకో నిర్వహించారు. దీంతో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, లింగాల, కల్వకుర్తి వైపు వెళ్లే వాహనాలు చాలాసేపు స్తంభించిపోయాయి. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానానికి నిదర్శనమని విమ ర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలకు తూట్లు పొడుస్తూ మోసం చేస్తుందని విమర్శించారు. మూడు దఫాలుగా రుణమాఫీ చేసినప్పటికి రుణాలు పొందిన సగం మంది రైతులకు రుణమాఫీ కాలేద న్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి అందరు రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## కార్మికులను వేధిస్తున్న కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● కమిషనర్‌కు తొత్తుగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ ● జడ్చర్ల కమిషనర్ రాజయ్యపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న సిఐటియు నాయకులు

**జడ్చర్ల,ఆగష్టు 22 ప్రభాతవార్త:** స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించకుండా జడ్చర్ల కమిషనర్ రాజయ్య కార్మికుల పట్ల నిరంకుశంగా, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేశారు. హైద రాబాద్ సచివాలయంలోనిమున్సిపల్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిశోర్‌కు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా సిఐటియు కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్, జడ్చర్ల మున్సిపల్ యూనియన్ నాయకులు మహేష్, కేశవులు,కృష్ణ గురువారం సచివాలయంలో విజ్ఞాపన పత్రం అంద జేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్‌పై చర్యలు తీసుకోని ఎడల ఛలో జడ్చర్ల కార్యక్రమం చేపడతామని హెచ్చ రించారు. స్థానికంగా ఉన్న సమస్యలను యూనియన్ నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిగా యూనియన్ నాయకులు రావద్దని,వారితో ఎలాంటి సంబంధం లేదని కమిషనర్ మాట్లాడడం నిరంకుశ ధోరణికి నిదర్శనం అన్నారు. మరోవైపు కొందరు కార్మికులను తీసివేశానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయనకు తొత్తుగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ కార్మికులపై వేధింపులకు పాల్పడడం, కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

## బదిలీ అయిన ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగష్టు 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని ఎంపీడీఓ సత్య పాల్‌రెడ్డి, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రేవంత రెడ్డిలు అన్నారు. మండలంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తించిన సునిత కల్వకుర్తికి బదిలీ కాగా, మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వర్తించి బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి శాలు వాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా ల్లో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచా యతీ రాజ్ శాఖలో ఉద్యోగం చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. గ్రామాలాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శుల సేవలు వేళకట్టలేనివన్నారు. ఎక్కడ పనిచేసిన ప్రజలతో మమేకమై ఉంటేనే ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులతో పాటు బదిలీపై వచ్చిన ఎంపీఓ లక్ష్మణ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గిరి, ఫయాజ్, విష్ణు, సురేందర్‌రెడ్డి, స్వప్న, మురహరాచారి, శ్రీను, శ్రావణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికై సదస్సును జయప్రదం చేయండి

● రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ

**కొల్లాపూర్,ఆగష్టు 22 ప్రభాతవార్త:** సమాజంలో నేటి యువత డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకునే దిశగా చెడు అలవాట్ల బారిన పడుతున్న నేపథ్యంలో ఈనెల 24న నిర్వహించే అవగాహన సదస్సును జయప్రం చేయాలని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ పిలు పునిచ్చారు.గురువారం ఒక ప్రకటనలో ఆయనమాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి తదితర వాటిపై ఉక్కు పాదం మోపేందుకు సంకల్పించి కఠిన చర్యలు తీసుకుంటున్న క్రమంలో ఈ ప్రాంత యువతదాని బారిన పడకుండా వారిని చైతన్య వంతం చేసేందుకు రత్నగిరి ఫౌండేషన్ కృషి చేస్తుందని అందవులో భాగంగా శనివారం ఉదయం కొల్లాపూర్ పట్టణంలో విద్యార్థి,యువతతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. యువత పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, వివిధ పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు పాల్గొంటున్నారని అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు వివిధ పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు పాల్గొంటున్నారని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## మెరుగైన వైద్యానికి సీఎంఆర్ఎఫ్ దోహదం

-తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మెరుగైన వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహద పడుతుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన చెందిన తిరుపతయ్యకు సీఎంఆర్ఎఫ్ క్రింద మంజూరైన రూ.22వేల చెక్కును లబ్దిదారుడు తిరుపతయ్యకు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు కల్పిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఉపయోగించుకొని మెరుగైన వైద్య సేవలను పొందాలని ఆయన సూచించారు. పేదలు ఆర్థికంగా వెనుకబడిన వారికి సీఎంసహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, సుభాష్, నాగులునాయక్, సతీష్, సైదులు తదితరులు ఉన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలని రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

నాటక ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం వైద్య విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలంటూ వైద్యులకు రక్షణ కల్పించాలంటూ తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ ర్యాలీని ముగించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**వెల్దండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్‌రెడ్డిని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతోనే అవార్డు వచ్చిందని, మీ సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు సునిత, లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

**రాజాపూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుందుభి వాగు సమీపంలో బంగారు మైసమ్మ దేవాలయంలో కన్నుల పండువగా బోనాల పండుగ నిర్వహించారు. గురువారం బోనాల పండగ ఉత్సవాల్లో పాల్గొన్న యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అభిమన్యురెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీజడ్పీటీసి మోహన్‌నాయక్, మాజీ ఎంపిపి నర్సింలు, మాజీ ఈఎంసి డైరెక్టర్ తిరుపతయ్య, రాజాపూర్ మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాసులు, జనార్ధన్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, శ్రీకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు గురువారం నిర్వహించిన ధర్నాలో కల్వకుర్తికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పారిశ్రామిక వేత్త అదాని సెబితో కుమ్మక్కై షేర్లను కృత్రిమంగా పెంచుకోవడంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు భైఠాయింపు నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, నియోజకవర్గానికి చెందిన నాయకులు తదితరులు ఉన్నారు.

## నాటుదాం ఒక చెట్టు... అమ్మ పేరు మీద

**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** జిల్లెల్ల గ్రామంలో ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటుదాం ఒక చెట్టు... అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పాల్గొని గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి జీవడ మనుగడకు పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతిగౌడ్, దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవిగౌడ్, టీఏ. భారతి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాదిగల ఆర్థిక సాధికారతే మిక్కి లక్ష్యం

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మాదిగల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా మిక్కి ఆర్గనైజేషన్ ఏర్పడిందని నాగర్‌కర్నూల్ జిల్లా మిక్కి అధ్యక్షులు దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మిక్కి మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండ్రస్టీ రాష్ట్ర అధ్యక్షులు విప్లవ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్, కోశాధికారి బొల్లె రాజులు మాట్లాడుతూ మాదిగ జాతీ యువతకు ఆర్థిక సాధికారత చేకూర్చేందుకు విప్లవ గాంధీ మార్గదర్శకుడు ఉండి మిక్కి ద్వారా ముందుకు సాగుతున్నారని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన జాతి సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించేందుకు నిరంతరం పాటు పడుతున్న కృషి వలుడు విప్లవగాంధీ అని అన్నారు. అంతకు ముందు విప్లవగాంధీ జన్మదిన వేడుకల్లో పలువురు పాత్రికేయులు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మిక్కి సభ్యులు ముక్తాల బాలు, శేఖర్, చెదురుపల్లి కృష్ణ, దేవరాజ్, నరేష్, హబీబ్, రామస్వామి, నరేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## సరాఫ్ రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని బంగారు బాలప్ప జువెల్లర్స్ వ్యాపారవేత్త సరాఫ్ రాజు అత్త సరోజ అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ గురువారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి మనోధైర్యాన్ని ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వెంట మత్స్యకార్మికుల సంఘం డైరెక్టర్ కాకర్ల భీమయ్య, డిసిసి మాజీ చైర్మన్ చింత వెంకటయ్య, జిల్లా ముదిరాజ్ మహాసభల జిల్లా అధ్యక్షులు నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనంగేరి హనుమంతు, కుంటిమరి అశోక్, డా. కిరీటి, జంగిటి వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి రాంచంద్రయ్య జన్మదిన వేడుకలు

**బాలానగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి రాంచంద్రయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దయిపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఆరేళ్ల యాదయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కొత్తకాపు వెంకట్‌రెడ్డి, ఎస్సై తిరుపాజీ, మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు సుప్రప్రకాష్, సంఘం నాయకులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నేరెళ్లపల్లి యాదయ్య, జమీర్‌పాషా, మాజీ కో ఆప్షన్ మెంబర్, కళ్లె మల్లేష్, ఉడిత్యాల మహేష్, కొండకల్ల విష్ణు, మండల కోశాధికారి మండల నాయకులు వస్పుల యాదయ్య, పెద్దోని రవి, గాలిగూడం యాదయ్య, పెద్దోనిరవి, గాలిగుండం యాదయ్య, వంగూరి శ్రీను, బి.లింగం, జగన్, ప్రచార కార్యదర్శి కృష్ణ, ప్రేమ్‌కుమార్, మొల్గర శ్రీకాంత్, గాలిగూడ కృష్ణ, ఎం. శ్రీకాంత్, వివిధ గ్రామాల నుండి రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుమారుడి వివాహానికి హాజరైన ప్రముఖులు

**భూత్పూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంగలి వెంకటనారాయణ రెండో కుమారుడు మంగలి శ్రీకాంత్ వివాహం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. హాజరైన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, జమీర్ ఇతర కాంగ్రెస్ నాయకులు అన్వర్‌పాష, సంజీవరెడ్డి, బజార్ పరుశురాం, అబ్దుల్ హఫీజ్, శ్రీనివాసులు పాల్గొనగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మొహ్మద్ సాధిక్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొనగా, బీజేపీ నుంచి రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి సతీమణి కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కొలిచిన భక్తుల కొంగు బంగారం శ్రీగెల్వలాంబ మాత

- కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు గెల్వలాంబ
- భక్తుల కొంగు బంగారం.. ఊరంతా కాపాడే తల్లి శ్రీ గెల్వలాంబ
- ఈ నెల 24 నుంచి 28వ వరకు గెల్వలాంబ మాత ఉత్సవాలు



అమ్మవారి ఆలయం



కొలువు దీరిన శ్రీ గెల్వాలాంబ మాత మూల విరాట్



అమ్మవారి ఆలయ తేరు

**వంగూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బోనాల జాతర అనగానే తెలంగాణ రాష్ట్రంలో గండిపేట్...లష్కర్, గోల్కొండ బోనాలు ప్రజలకు గుర్తుకొస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మహిమ కలిగిన అమ్మవారు గెల్వలాంబ మాత ఉత్సవాలు శ్రావణ మాసంలో వారం రోజుల పాటు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి ఉత్సవాలకు పేరు ప్రఖ్యాతి లేకున్నా... ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం పేరు, ప్రఖ్యాతిని గడిస్తూ బోనాల పండుగ కన్నుల విందుగా, అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. సూర్యుడిని బొట్టుగా పెట్టి పులిపై సవారి చేస్తూ సమస్త జనవాహినికి భక్త ప్రవాహ మహంకాళివై దర్శనమిచ్చే నీ రూపం... దర్శించ మాకు జన్మధన్యం. నీ రూపు తలుచు భక్త జనుల జన్మధన్యం. శూలధారిణివై, గెల్వలాంబమాతగా మమ్ము కరుణించి కాపాడుతూ మా ఇష్టదైవంగా పేరొందినవమ్మా. కత్తి పట్టి, శూలం పట్టి భక్తుల శతకోటి మొక్కులు తీర్చి భక్తుల శత్రువుని కోరే అమ్మ గెల్వలాంబ మాత. రక్కసి మూకల పని పట్టగానీ మూక్కోటి రూపానికి మా శతకోటి దండాలు. శ్రావణమాసంలో అమ్మవారి బోనాలను వంగూరు మండల కేంద్రంలో భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో, పచ్చికుండ భోనంలో నైవేద్యాన్ని చేసి అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా నిలిచి ఈ ప్రాంత ప్రజల అరాధ్య దైవంగా మారిన అమ్మ వారు శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత. వంగూరు మండలం, గ్రామానికి ఏ ఆపద వచ్చిన తల్లి అని మదిలో తలుచుకుంటే చాలు భక్తుల పాలిట ఇలవెల్పై ఎంతటి సమస్య అయిన పారద్రోలా అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత. ఊరంతా కాపాడేందుకు కాపలా ఉంటూ గ్రామ దేవతగా కొలువబడుతున్న శ్రీగెల్వలాంబ మాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యంత పేరుగాంచిన అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి. శిథిలావస్థలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని గత మూడు సంవత్సరాల క్రితం ఆధునిక హంగులతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించి భక్తులను కనువిందు చేసేలా రంగులు, విద్యుద్ధీపాలు, పోతురాజుల ఆటలతో అమ్మవారికి భోనాలు సమర్పించుట. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలతో కళాకారులచే ఆటపాటలు. తెలుగుదనం కంటికి కనిపించేలా ఆడ పడుచుల బ్రతుకమ్మలు. పల్లెటూరి సంప్రదాయాన్ని కనువిందు చేసేలా యువకులు కోలాటాలతో అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేస్తారు. మండలానికి చెందిన ఆడపడుచులు ఏ గ్రామంలో ఉన్న అమ్మవారి బోనాలకు వచ్చి ముడుపులు, బోనాలు సమర్పించడం అనవాయితీగా కొనసాగుతుంది. అమ్మవారిని దర్శించుకోకపోతే అరిష్టం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. ఈ తరుణంలోనే వంగూరు మండలంలో కొలువుదీరిన శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు ఈ నెల24 నుంచి 28 వరకు అంగరంగా వైభవంగా కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలకు హజరయ్యే భక్తులకు, ప్రయాణీకులకు రాకపో కలకు ఇబ్బందులు కలుగకుండా కల్వకుర్తి, అచ్చంపేట ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రతి బస్సు వంగూరు గేటు వద్ద నిలిపేందుకు అనుమతులు తీసుకున్నారు.

**అమ్మవారి విశిష్టత :** వంగూరు మండల కేంద్రంలో అమ్మవారు కొలువు దీరడానికి పూర్వీకులు చెప్పిన చరిత్ర ఆధారంగా అమ్మవారు ఇక్కడ కొలువు దీరడానికి పూర్వం వంగూరు తాలూకాలో వేరే సంస్థనాధీశులు దండయాత్ర చేసి ఇక్కడి పశు సంపదను, ధన ధాన్యాలను దోచుకొని వెళ్తుండగా ప్రజలంతా గెల్వలాంబ మాతకు పూజలు చేసి మా పశువులను, మాధన ధాన్యాలను మాకు తిరిగి ఇప్పించమని కోరగా అమ్మవారు తన అద్భుతమైన శక్తితో ఆ పశువుల రూపు రేఖలు నల్లవి తెల్లవిగాను, తెల్లవి నల్లవిగాను, బిల్లకొమ్ములను పిల్ల కొమ్ములుగా మార్చడంతో ఆ సంస్థనాధీశులు పశువులు, ధన ధాన్యాలు మావికాదని వారు నిర్ధారించుకొని అక్కడే వదిలేసి వెళ్లారని పూర్వీకులు చెప్పిన చరిత్ర. దాంతో శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారిపై ఈ ప్రాంత ప్రజలకు ప్రగాఢ విశ్వాసం ఏర్పడింది. అ రోజు నుంచి నేటి వరకు శ్రావణమాసం బహుళపంచమి రోజు ప్రతి సంవత్సరం అమ్మవారికి పూజలు, బోనాలు, బోనాల ఊరేగింపు, ఆలయం చుట్టు కాడేద్దుల బండ్ల ప్రదర్శనలు చేస్తూ అమ్మవారి మన్ననలు పొందుతున్నారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు:** ఈ నెల 24న (శనివారం) ఉదయం 6 గంటలకు మేల్కొలుపు, తోరణ అలంకరణ, మంగళ వాయిధ్యాలతో ధ్వజారోహణం, గణపతిపూజ, నవగ్రహ పూజ, అఖండ దీపారాధన, నిత్యార్చన, అమృతాభిషేకం, మంగళహారతి, ఉదయం 10గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం, సాయంత్రం 4గంటలకు నజార్ బోనాలు, వైశ్యుల బోనాలు, బండ్లు, వాహనాలు, వివిధ అలంకరణతో అమ్మవారి ఆలయం చుట్టు తిరుగును. రాత్రి పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం, భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించనున్నారు. 25(ఆదివారం) గండ దీపములు, అమ్మవారికి భక్తుల ముడుపులు, అమ్మవారి దర్శనం, 3గంటలకు పద్మశాలుల, రెడ్లు, బోయ, గౌడ్స్, యాదవుల బోనాలు, ఇతర గ్రామస్తుల బండ్లు తిరుగును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించబడు తాయి. డిజె శివ వంగూరు ఆధ్వర్యంలో ఫోక్ సింగర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో జానపాద, ఆటపాటల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. 26న (సోమవారం) అర్చన, గండ దీపములు, తలానీలాలు, ముడుపులు, సాయంత్రం తెలుగువారి బోనాలు, బండ్లు తిరుగుతును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మ, అధ్యాత్మిక ఉపన్యాసాలునిర్వహించ బడుతాయి. 27న (మంగళవారం) తెల్లవారుజామున 4గంటలకు రథోత్సవ కార్యక్రమం, రాత్రికి శ్రీకృష్ణ జననం, డోలారోహణం, జోల పాటలు, భజనలు, నిర్వహించనున్నారు. 28న (బుధవారం) సాయంత్రం చిన్నారి బాలబాలికలచే శ్రీకృష్ణ గోపిక వేషాధారణ, యాదవులచే ఊట్లు కొట్టుట. బహుమతుల ప్రధానోత్సవం, తీర్థప్రసాదాలు, పెద్ద మంగళహారతితో బ్రహ్మోత్సవాలు ముగింపు కార్య క్రమం ఉంటుంది. వంగూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు.

### ఆలయ అభివృద్ధే ధ్యేయం



ఈ యేడాది అమ్మవారి ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని ఆలయ చైర్మన్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ మరింతఅభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

– వెంకటస్వామి, గెల్వలాంబ మాత ఆలయ చైర్మన్

# తాళ్ల చెరువు అభివృద్ధి పనుల తనిఖీ

- వినాయక నిమజ్జనానికి నల్ల చెరువు వద్ద సౌకర్యాలను చేపట్టాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్ల పరిశీలన



తాళ్ల చెరువు సీసీ రోడ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి ఆగస్టు 22 ప్రభాతవార్త:** నిర్దేశించిన గడువు వరకు సి.సి రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం సాయంత్రం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి మున్సిపాలిటీలోని 22వ వార్డు, సాయికృష్ణ కాలని నుండి తాళ్ళ చెరువు గుండ వేసిన సిసి రోడ్లు, తాళ్ళ చెరువు పచ్చదనం అభివృద్ధి కొరకు రూ.104 లక్షల వ్యయంతో పనులు చేపట్టగా ఫైనల్ బిల్లు నిమిత్తం కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా టీచర్ చంద్రయ్య ఇంటి నుండి ఉమర్ కట్టెల మిషన్, జమ్మి చెట్టు వరకు వేసిన సిసి డ్రైన్ రూ.29 లక్షల పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు నాణ్యత, వేసిన విస్తీర్ణం చదరపు మీటర్లు యం.బి రికార్డు తో సరిచూశారు. తాళ్ళ చెరువు కట్టఇరువైపులాకొన్ని చెట్లుచనిపోయాయని, పోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని కాంట్రాక్టర్‌ను సూచించారు. 2025వరకునిర్వహణబాధ్యతలు తీసుకోవాలని సూచించారు.

**ఎల్.ఆర్.ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణలో భాగంగా మారెమ్మకుంట వద్ద సర్వే నెంబర్ 41లో మారుతి నగర్ లే అవుట్‌ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ద్వారా లే అవుట్ ప్లాన్ , రోడ్లు నిబంధనలకు విరుద్ధంగా ఏమున్నాయి అనేవి పరిశీలించారు. లే అవుట్‌లోని 33 ఫీట్లు, 40 ఫీట్ల రోడ్డు వెంటనే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని యజమానిని ఆదేశించారు. ఇప్పటి వరకు అమ్మిన ప్లాట్లు, ఇంకా మిగిలిన ప్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ క్రమబద్ధీకరించే వరకు మిగిలిన ప్లాట్లు అమ్మవద్దని ఆదేశించారు. లే అవుట్ క్రమబద్ధీకరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ప్రారంభించాలని టి.పి ఓ ను ఆదేశించారు.

**నల్ల చెరువును పరిశీలించిన కలెక్టర్:** వచ్చే వినాయక నిమజ్జనానికి నల్ల చెరువు దగ్గర ఉన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. మరోమారు వచ్చి చేపట్టాల్సిన పనుల పై చర్చిద్దామని అప్పటి వరకు చెరువులో ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డి.టి మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సహాయ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో బాలానగర్ బోనాలు

### బోనాల వేడుకకు హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**బాలానగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న బోనాల వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. పోచమ్మ, భవాని మాత అమ్మవారి ఆలయాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. బోనాల వేడుకల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గణేష్‌గౌడ్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గణేష్‌గౌడ్ దంపతులుశాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపిపి వడ్ల వెంకటచారి, గణేష్‌గౌడ్, ఆవుల నరెందర్ పాల్గొన్నారు.



బోనాల వేడుకల్లో పోతురాజులు

# వైభవంగా రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

**నారాయణపేట టౌన్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** పట్టణంలోని పరిమళపురం వీధిలో గల గురు రాఘవేంద్రస్వామి దేవాలయంలో స్వామివారి 353వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉత్తరారాధన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజన సంకీర్తనలతో మహారథోత్సవం సుప్రభాతం నిర్మల్యం పంచామృతాభిషేకం మహాపూజ తులసి అర్చన రాఘవేంద్ర స్వామివారి అష్టోత్తర పారాయణం మహానైవేద్యం అష్టోదకం అలంకారపంక్తి భజన పల్లకిసేవా డోలోత్సవం మహా మంగళహారతి సర్వసేవా సర్వదర్శనం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. జ్యోతిష్య పండితులు విద్వాన్ అజలపూర్ రాఘవేందర్‌రావు దార్మిక ప్రవచనం చేస్తూ గురు రాఘవేంద్ర స్వామి మహిమలు అపారమని రాఘవేంద్రస్వామి మహిమలు అపారమని రాఘవేంద్రస్వామి స్మరించిన వారికి సకల శుభాలు కలుగుతాయని రాఘవేంద్రస్వామి మన ప్రాంతంలో కొలువు తీరడం పేట పుర ప్రజల జన్మధన్యం అని నిత్యపూజలు అందుకొంటున్న శ్రీ రాఘవేంద్రస్వామిని కొలిచే వారి పాలిట కల్పతరువు అని ప్రతి ఒక్కరుస్వామివారి సేవలోతరించాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మేఘశ్రీపాద్, సీతారామ్, దీక్షిత్, జయతీర్థ సీతారామరామ్, భీంషన్‌రావు, శేషు, ధరణిధర్ గురురాజ్, నర్సింహా, నారాయణరావు, వేణుప్రహ్లాద ప్రసాద్, సంజీవ్, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## జియో టవర్‌కు విద్యుత్ నిలిపివేత

**చిన్నచింతకుంట, ఆగష్టు22 ప్రభాతవార్త:** ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో జియో టవర్ యాజమాన్యం మూడుసంవత్సరాలుగా గ్రామ పంచాయతీ పన్ను చెల్లించకపోవడంతో గురువారం గ్రామ కార్యదర్శి మమత జిపి సిబ్బందితో కలిసి జియో టవర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

## సిసి కెమెరా ఏర్పాటుకై గ్రామస్తుల చేయూత

**చిన్నచింతకుంట, ఆగష్టు22 ప్రభాతవార్త:** గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకై సిసి కెమెరాలు ప్రధాన భూమికగా నిలుస్తాయి. తాజాగా ఉంద్యాల గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకై గ్రామస్తులు ముందుకు వచ్చారని స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. గ్రామంలో ప్రధాన కూడలిలో గ్రామస్తుల సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు చేయుటకుగాను లక్ష రూపాయలు గ్రామస్తులు సమకూర్చాలని త్వరలో ఈ నగదుతో సిసి కెమెరాల ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ఎస్సై తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటుకై గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని ఆయన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**మక్తల్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మక్తల్ మండలంలోని సోమేశ్వర మండలో జరిగింది. మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాలరాజు (30)ఇటీవల కాలంలో తాగుడుకు బానిసై భార్య శ్రీదేవితో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలోనే ఈనెల 21న మళ్లీ భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మనస్థాపానికి గురైన బాలరాజు ఇంట్లోనే ఉన్న పురుగుల మందు సేవించగా, గమనించిన కుటుంబ సభ్యులు మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మక్తల్ నుంచి నారాయణపేట జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుండి మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందగా, భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మృతునికి భార్యతో పాటు పదేళ్లలోపు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

**మక్తల్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి వాగునుండి నారాయణపేటకు అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను గురువారం మక్తల్ సమీపంలో పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని మక్తల్ ఎస్సై 2 ఆచారి తెలిపారు. నిబంధనలకువిరుద్ధంగా అక్రమంగా ఇసుకనుతరలిస్తున్నట్లు గుర్తించి టిప్పర్ల యజమానులు, డ్రైవర్లపై కేసులునమోదుచేయడం ఆయన తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి బొక్కల హన్మంతు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సింగిల్‌విండో డైరెక్టర్‌మట్ట వెంకటయ్యగౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. కార్యక్రమం లో నాయకులు ఎండీ.రషీద్, శ్రీను, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇది రైతు ప్రభుత్వం కాదు, రైతుల పొట్టకొట్టే ప్రభుత్వం

**లింగాల, ఆగష్టు 22 ప్రభాతవార్త:** రైతన్నకు అండగా నిలిచేందుకు రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు గురువారం లింగాల మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు, కెటి తిరుపతయ్య, సింగిల్‌విండో చైర్మన్‌హన్మంతురెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పేరుతో మోసం చేసిందని, అంతేకాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని, రైతుల పొట్టకొట్టి సంబరాలు చేసుకునే ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఈ రుణమాఫీ వల్ల రైతులు బ్యాంకుల చుట్టు అధికారుల చుట్టు తిరిగి తిరిగి రైతులు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు. అడ్డగోలు ఆంక్షలతో, అర్థంలేని షరతులతో రైతులకు మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రానోజీ, అశోక్‌రెడ్డి, మాధవులుగౌడ్, బైండ్లగిరి శ్రీనివాసులు, కురుమయ్య, వీరాస్వామి, హన్మంతునాయక్, రాజు, నాగార్జున, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.